## క్లుప్తంగా

### ఘనంగా ఆలయ ప్రతిష్ఠ పూర్తి



చిలకలపల్లిలో జరిగిన ఆలయ ప్రతిష్ఠ

**బలిజిపేట:** మండలంలోని చిలకలపల్లిలో శ్రీశ్రీశ్రీ చినపోలమ్మతల్లి గ్రామ దేవత ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా పూర్తయింది. ఆరవెల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో బుధవారం అష్టోత్తర కలశ స్నపనం, శేష హోమములు, పూర్ణాహుతి, రత్నన్యాసం, ధాతున్యాసం, దేవతా విగ్రహ, యంత్ర ప్రతిష్ఠ, బలికుంభం, దృష్టిధేను దర్శనం, దర్పణదర్శనం, నిజదర్శనం, అవభృదస్నానం, మహదాశీర్వాదం, దేవస్వస్తి తదితర కార్యక్రమాలను జరిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.రవికుమార్, సర్పంచ్ సుందరరావు, టి.ప్రసాదరావు, గ్రామపెద్దలు, రుత్వికులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



కొలువుదీరిన నూతన కార్యవర్గం

**సాలూరు:** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్‌దారుల సంఘ సాలూరు నియోజకవర్గ జేఏసీ నూతన కార్యవర్గం కొలువుదీరింది. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సమావేశ మందిరంలో బుధవారం ఎన్నిక జరిగింది. జేఏసీ చైర్మన్‌గా ఆకుల ప్రవీణ్‌కుమార్, కో చైర్మన్‌గా మీసాల వెంకట గౌరీశంకరరావు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, బాధ్యతతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

### ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

**సాలూరు:** ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జేవీఎస్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని శ్రీసాయిసూర్య పబ్లిక్ స్కూల్‌లో రహదారి భద్రతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా వాహనాలు తీయకూడదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతులు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

**సాలూరు:** జాతీయ సైన్స్ డే సందర్భంగా మండలంలోని మామిడిపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. బొగ్గు పద్మజ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు సురేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ డొంక అశోక్, గ్రామ పెద్దలు పెద్దింటి మాధవరావు, సువ్వాడ భరత్‌శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 5న చలో ఢిల్లీ



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**సీతంపేట:** చలో ఢిల్లీ కార్యక్రమం ఏప్రిల్ 5న నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దావాల రమణరావు అన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ అధిపతులకు దాసోహమై సామాన్యులను, రైతాంగాన్ని, కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కోట్లాది మంది రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగ భద్రత లేకుండా చేసిందన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఎస్.సురేష్, కార్యదర్శి ఎం.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం



బలిజిపేట: పెదపెంకిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పార్వతీపురంటౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: ఓటరుకు నమూనాపత్రాన్ని అందజేస్తున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు.చైర్మన్ వి నాగేశ్వరరావు.



పార్వతీపురం టౌన్: జమదాలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**సీతానగరం:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా బుధవారం పలు గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ మేరకు నిడగల్లులో వైఎస్సార్‌సీపీ మండలనాయకులు జి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ టి.సూర్యనారాయణల ఆధ్వర్యంలో గ్రామంలో పట్టభద్రులైన ఓటర్లను కలిసి వారి మొదటి ప్రాధాన్య ఓటును సీతంరాజు సుధాకర్‌కు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. అలాగే బూర్జలో సర్పంచ్ జి. దాసు, ఎంపీటీసీ సభ్యుడు జి.చిన్నంనాయుడు ఓటర్లను కలిసి ఓటు వేయాలని అర్థించారు. అప్పయ్య పేటలో ఎంపీటీసీ బి.కుసుమ, పార్టీ నాయకుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఓటర్లను అర్థించారు. లక్ష్మీపురంలో ఎంపీటీసీ పి పార్వతి, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు సీహెచ్ సురేష్‌కుమార్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఓటర్లకు ప్రచార పత్రాలను అందజేశారు. ఎంపీపీ ప్రతినిధి బి.శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యుడు ఎం బాబ్జీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ తిరుపతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజులు సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.

**బగ్గందొర వలసలో ప్రచారం**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ వ్యవసాయ సలహాకమిటీ జిల్లా చైర్మన్ వి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు ఎం బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బి.శ్రీరాములు బుధవారం ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి చిట్టిరాజు ఆధ్వర్యంలో వారంతా బగ్గందొరవలస, కొత్తవలస గెడ్డలుప్పి గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను, ఉద్యోగులను కలిసి జగనన్న మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ పోటీలో ఉన్నారన్నారు. ఆయనకు ఓటర్లంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బలిజిపేటలో..**

**బలిజిపేట:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ రవికుమార్ కోరారు. ఈ మేరకు మండలంలోని పెదపెంకిలో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి చేపడుతున్న సంక్షేమాన్ని చూసి పార్టీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పాపారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, నారాయణపురం ఎంపీటీసీ రామకృష్ణనాయుడు, జగన్, జి.శ్రీనివాసరావు, అప్పలనాయుడు మాస్టారు, సీహెచ్.సత్యం, లీలాకృష్ణ, హేమంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం: లక్ష్మీపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ టి.పార్వతి, సీహెచ్ సురేష్‌కుమార్

**అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**పార్వతీపురంటౌన్:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పురపాలక సంఘం పరిధిలోని 27,28 వార్డుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతంరాజు సుధాకర్‌కు విద్యావంతులు యువకులు మద్దతు పలికి రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలని కోరారు. మొదటి ప్రాధాన్యత క్రమం ఓటు 1 సీతంరాజు పేరు ఎదురుగా వేయాలని గ్రాడ్యుయేట్ ఓటర్లందరికీ తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్లు మజ్జి శశికర్, పి.జయంతి, ఆర్ చిన్నం నాయుడు, బి.ఆనంద్, లావణ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలి**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతు పార్వతీపురం మండలం సంగంవలస, జమదాల, జమ్మిడివలస గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, మజ్జి చంద్రశేఖర్, కాపారపు సత్యంనాయుడు, యాళ్ల ప్రతాప్, మువ్వల సత్యంనాయుడు, వెంపల గుర్రాజు, జేసీఎస్ మండల కన్వీనర్, బంకపల్లి వాసుదేవరావు, సర్పంచ్ బడే శ్రీరంజన్, యాండ్రాపు తిరుపతిరావు, బడే రామారావు, కోడి వెంకటనాయుడు, బి. రామకృష్ణ, బి.శేఖరరావు, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల బతుకులు మార్చిన ప్రభుత్వం మనది



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం టౌన్:** పేదల బతుకులు మార్చిన ప్రభుత్వం మనదని, ప్రభుత్వ పాలన మరింతగా ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా గృహ సారథులు పని చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు బుధవారం పార్వతీపురం మున్సిపాల్టీలోని 10వ సచివాలయం పరిధి వైకేఎం కాలనీలో గృహ సారథులతో సమీక్షా సమావేశం నిర్వహించి విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి వలంటీర్ పరిధిలోని గృహ సారథులు వారికి కేటాయించిన 50కుటుంబాలకు సంబంధించి అర్హులకు సంక్షేమ పథకాలు అందించి సేవ చేసేలా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. వలంటీర్ల ద్వారా కొత్తగా నియమితులైన గృహ సారథులను పరిచయం చేసుకుని జగనన్న కుటుంబంలో సభ్యులుగా చేరినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. వలంటీర్ పరిధిలోని 50కుటుంబాల సభ్యులను గృహ సారథులు పరిచయం చేసుకుని వారితో ఐకమత్యంగా ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా పరిష్కార మార్గాలను చూపించాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు ఏఎంసీ డైరెక్టర్‌లు, సీనియర్ నాయకులు ఆదినారాయణ, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కావస్తున్న ఇంటింటి కుళాయి పనులు

- రూ.8.81 కోట్లతో ఏర్పాటు
- ఫస్ట్‌ఫేజ్‌లో 19 గ్రామాలకు తాగునీరు



వెన్నెల బుచ్చింపేటలో పైప్‌లైన్‌ను పరిశీలించిన ఏఈ పవన్ కుమార్

**సీతానగరం:** రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు పంపిణీకి అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని పనులు వేగవంతం చేయాలని ఏఈ ఆర్ పవన్ కుమార్ నిర్వాహకులను కోరారు. ఈ మేరకు బుధవారం అంటిపేట పంచాయతీ వెన్నెల బుచ్చింపేటలో పూర్తయిన ఇంటింటి కుళాయి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫస్ట్ ఫేజ్‌లో రూ 8.81 కోట్ల వ్యయంతో 39 గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి ఉద్దేశించిన పనులకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు భూమి పూజ చేసినప్పటి నుండి కొన్ని గ్రామాల ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగతా పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. తాజాగా అంటిపేట పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటాపురం గ్రామంలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో180 ట్యాప్‌ల ఏర్పాటు పూర్తి కావడంతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే వెన్నెల బుచ్చింపేటలో రూ.18 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్‌ట్యాంక్ మరమ్మతులతో పాటు 140 ట్యాప్‌లు అమర్చి ప్రజలకు ఇంటింటి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరాకు సిద్ధం చేశామని తెలియజేశారు. అంటిపేటలో రూ.37 లక్షలతో జరుగుతున్న 350 ఇంటింటి కుళాయిల పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయడానికి సిద్ధం చేశామన్నారు.

**ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభం**

ఇప్పటికి 19 గ్రామాల్లో ఇంటింటి కుళాయిల నిర్మాణం పనులు పూర్తి కావడంతో తాగునీరు సరఫరా చేస్తున్నామని, మరో 10 గ్రామాల్లో పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయని, శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రారంభించడానికి సమయం పడుతుందన్నారు. మంచి నీటి పథకాలకు సంబంధించిన నిధులు ఉన్నందున పనులు పూర్తి చేసినవారికి బిల్లుల కొరత లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరికి మహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్.నిర్మల, కాంట్రాక్టర్ ఆర్ అచ్యుతరావు, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## మేలు రకం చింతపండు సేకరించాలి

**కొమరాడ:**

గిరిజనులు మేలు రకం చింతపండును సేకరించి ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర తీసుకోవాలని జీసీసీ డీఎం వి.మహేంద్రకుమార్ అన్నారు. మండలంలోని పెదశాఖలో చింతపండు కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో చింతపండు ధర తక్కువగా ఉన్నప్పటికీ గిరిజనులను ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం మద్దతు ధర కేజీ రూ.32.40లకు కొనుగోలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. చింతపండు విక్రయించిన వెంటనే నగదు అందజేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట జీసీసీ సిబ్బంది ఉన్నారు.



పెదశాఖలో చింతపండు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం

## నేటి నుంచి ఓటర్‌స్లిప్పుల పంపిణీ

**పాచిపెంట:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మండలంలో గురువారం నుంచి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఎం. రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిఒక్క ఓటర్ కూడా సిప్పులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

### 7న ద్విచక్రవాహనాల వేలం

**పార్వతీపురం టౌన్:** సారా రవాణా చేస్తూ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుబడిన తొమ్మిది ద్విచక్రవాహనాలకు ఈనెల 7వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు పట్టణ ఎస్సై ఫక్రుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులు ఆరోజు ఉదయం 11గంటలకు పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించనున్న వేలంపాటలో పాల్గొనాలని కోరారు. నిబంధనల ప్రకారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### పశువుల పాక దగ్ధం



మంటల్లో కాలిపోయిన పశువుల పాక

**పాలకొండ:** మండలంలోని చింతాడ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక దగ్ధమైంది. గ్రామానికి చెందిన వావిలపల్లి జనార్దనరావుకు చెందిన పశువుల శాల కాలిపోవడంతో అందులో ఉన్న ఎద్దులు 50 శాతం మేర కాలిపోయాయి. పాకలో సమీపంలో ఉన్న టైరు బండి కూడా కాలిపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపు చేశారు. పశువులకు వైద్య చికిత్సలు అందించారు. సర్పంచ్ దుప్పాడ కళావతి, వీఆర్‌ఓ ప్రవీణ్‌లు సంఘటనా స్థలం పరిశీలించి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

## ఎన్నికలకు రాజకీయపార్టీలు సహకరించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్వీ రమణ



బలిజిపేట: తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో నిర్వహించిన సమావేశం

**సీతానగరం:** మండలంలో మార్చి 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సహకరించాలని తహసీల్దార్ ఎన్వీ రమణ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష కమిటీ ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్వీ రమణ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్లకు ఓటరు స్లిప్పులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటు వేయడానికి వెళ్లే సమయంలో ప్రభుత్వం జారీ చేసిన ఫొటోతో ఏదైనా గుర్తింపు ఉన్న కార్డుతో పాల్గొనాలని సూచించారు. దూరప్రాంతాలనుంచి ఓటు వేయడానికి వస్తున్న ఓటర్లకు సంబంధించిన స్లిప్పులను కుటుంబసభ్యులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ పి.కరుణాకర్, అఖిల పక్షకమిటీ ప్రతినిధులు బి.చిట్టిరాజు, బి.శ్రీరాములు, ఎం.బాబ్జీ, కె తిరుపతిరావు, ఆర్ లక్ష్మునాయుడు, జీవీ రమణ, పి శ్రీనివాసరావు, వీఆర్వో పైల కుమారస్వామి నాయుడు పాల్గొన్నారు.

**పంపిణీకి సిద్ధంగా ఓటరు స్లిప్పులు**

**బలిజిపేట:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాకు సంబంధించి స్లిప్పులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఇన్‌చార్జ్ తహసీల్దార్ రత్నకుమారి తెలిపారు. బలిజిపేట తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయనాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఓటర్లకు సంబంధించిన స్లిప్పులు వీఆర్‌ఓలు, బీఎల్‌ఓల వద్ద ఉంటాయని వాటిని వారు ఓటర్లకు పంపిణీ చేస్తారని తెలిపారు. అవి నేరుగా ఓటర్లకు చేరుతాయని ఎటువంటి పరిస్థితులలో రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు ఎవరూ తీసుకోవద్దని సూచించారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, జి.సత్యనారాయణ, పార్టీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ధిష్టమైన పనివేళలు కేటాయించాలి



వెలగవాడలో వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

**పాలకొండ రూరల్:** వేసవి నేపథ్యంలో ఉపాధి పనులకు నిర్ధిష్టమైన పని వేళలు కేటాయించాలని ఎంపీడీఓ డొంక త్రినాథులు అన్నారు. పాలకొండ మండలం అన్నవరం, వెలగవాడ గ్రామాల్లో జరుగుతున్న ఓనిగెడ్డ చానల్, పలు చెరువుల పనులు బుధవారం పరిశీలించారు. వేతనదారుల, ఉపాధి క్షేత్ర సిబ్బంది హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తుగానే కొలతలు, పని గంటలు కేటాయించాలన్నారు. ఎండల తీవ్రతల నేపథ్యంలో వృద్ధులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి పనులు ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ క్రమంలో వేతనదారులకు పలు సూచనలు చేశారు.

### తాగునీటి సమస్యకు పరిష్కారం

**పాలకొండ రూరల్:** మండలంలోని అట్టలి గ్రామంలో తాగునీటి సమస్యలపై సర్పంచ్ కె.సంధ్య స్పందించారు. గ్రామంలో తాగునీటి చేతి బోరు మరమ్మతులకు గురికావటం, వేసవి సమీపిస్తుండటంతో వలంటీర్లకు సూచనలు చేశారు. బుధవారం బోరుకు మరమ్మతులు చేయించారు. గ్రామంలో నీటి వనరుల అభివృద్ధి, నీటి బావుల్లో క్లోరినేషన్ చేయించాలని సూచించారు.

# బతుకుబండికి భరోసా

- ఇసుక తరలింపుతో రైతుకు ఉపాధి

**బలిజిపేట:**

ఎడ్లబండి గతంలో రైతులకు వ్యవసాయ పనులకు ఎక్కువగా ఉపయోగపడేది. అయితే ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అదే ఎడ్లబండి జీవనోపాధిలా మారింది. ఎడ్ల బండిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి సంఖ్య ప్రస్తుతం ఎక్కువవుతోంది. ముఖ్యంగా గ్రామాల్లో ఎడ్ల బండితో ఇసుక రవాణా ఒక వరంలా మారింది. గత ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా సాగించేవారికి ప్రస్తుత ప్రభుత్వం కళ్లెం వేసింది. దీంతో నాటుబళ్లతో ఇసుక రవాణాకు మార్గం సుగమమైంది. ట్రాక్టర్లతో ఇసుక తీసుకురావడానికి ప్రభుత్వం పలు ఆంక్షలు పెట్టడంతో నాటుబళ్లపై ఇసుక రవాణా జోరందుకుంది.

**మెరుగైన జీవనోపాధి**

సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గృహనిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతుండడంతో ఇసుక అవసరాలు పెరిగాయి. నాటుబళ్లపై ఇసుక రవాణాకు అభ్యంతరాలు, ఆంక్షలు పెట్టకపోవడంతో రైతుల జీవనోపాధి మెరుగుపడింది. రోజూ ఒక్కో బండితో రెండు, మూడు పర్యాయాలు ఇసుక తీసుకురావడంతో వారికి రూ.1,400 నుంచి రూ. 2,100 వరకు వస్తోంది. ఈ సొమ్ములో కొంత దీంతో ఎడ్లదాణాకు పోగా మిగిలిన రైతుకు సొంతమవుతోంది. ఒక బండి ఇసుకను కనీసం రూ.700కు తీసుకుంటున్నారు. దీంతో జీవనోపాధి మెరుగుపడిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని గ్రామాల్లో రైతులు ఎడ్లబండిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.



బలిజిపేటలో ఎడ్లబళ్లపై ఇసుక తీసుకువస్తున్న రైతులు

**ప్రతిరోజూ పని**

గత ప్రభుత్వ హయాంలో నాటుబళ్లతో ఇసుకను తరలించినా పట్టుకునేవారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎడ్లబళ్లతో ఇసుక తెచ్చుకునేందుకు ఇబ్బందులు లేకపోవడంతో మా జీవనోపాధి మెరుగుపడింది. ప్రతి రోజూ అవకాశం ఉన్నంతమేరకు ఇసుకను తీసుకువెళ్తున్నాం.

అప్పలనాయుడు, రైతు, వంతరాం